


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 29 నవంబరు 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 276










# అనంతపురం పోలీసులు చేతగాని చవటలా?





4





- కళ్లెదుటే దాడి చేస్తున్నా గుడ్లప్పగించి చూడటమేమిటి?
- మానవమృగాన్ని వదిలి ప్రశ్నించిన గళాలపై కేసులా?
- ప్రజాస్వామ్యాన్ని రక్షించలేని మీకు ఖాకీ దుస్తులెందుకు?







# మహాపురుషుడి మైలురాళ్ళు



## హిందీ చిత్రాలు

చండీరాణి, నయాఆద్మీ
చిత్రాల ద్వారా
హిందీ భాషలో
నటించిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## సుఖీభవ

ఆసుపత్రులలో కాన్పులను
ప్రోత్సహించాలని రవాణా,
ఇతర వ్యయాల కోసం నాడే
పేదలకు రూ.300 నగదు
సహాయం అందించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్థన్



ప్రజాస్వామ్య వ్యవస్థలో
ప్రజలే సర్వానికీ అధినేతలు
#100YearsOfNTR #NTRLivesOn




ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
140
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
వై.యస్.ఆర్ కాం
సుపరిపాలన
"రాజధానిని ఫ్రీ జోన్" గా (అందరికీ ఉద్యోగ అవకాశాలు ఉండే విధంగా) గుర్తిస్తూ నిజమైన వికేంద్రీకరణే లక్ష్యంగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం.
నేడు
మూడు ప్రాంతాల్లో
నిలిచిపోయిన అభివృద్ధి -
నిధులన్నీ తాడేపల్లి ప్యాలెస్‌కే
- వికేంద్రీకరణ పేరుతో
ప్రాంతీయ చిచ్చు
పరిపాలన గాలికి - జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కి

# అనంతపురం పోలీసులు చేతగాని చవటలా?

- కళ్లెదుటే దాడి చేస్తున్నా గుడ్లప్పగించి చూడటమేమిటి?
- మానవమృగాన్ని వదిలి ప్రశ్నించిన గళాలపై కేసులా?
- ప్రజాస్వామ్యాన్ని రక్షించలేని మీకు ఖాకీ దుస్తులెందుకు?
- బాధితులపై కేసులు బనాయించడంపై నిరసనజ్వాలలు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అనంతపురం)

తెలుగుదేశం పార్టీ అధినేతలను హతమారుస్తామని బెదిరించడమే గాక సభ్యసమాజం తలదించుకునే విధంగా బూతులు లంకించుకున్న తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి అలియాస్ చందు అనే మానవమృగం అరెస్టు చేయడం చేతగాని అనంతపురం పోలీసులు... తమ చర్యల ద్వారా యావత్ పోలీసు వ్యవస్థకే మచ్చ తెస్తున్నారు. తోపుదుర్తి చందు వ్యాఖ్యలపై స్పందించిన నేరానికి గంటాపురం జగ్గు అనే టిడిపి నేతను 3 రోజుల క్రితం చెన్నే కొత్తపల్లి పోలీసులు ఇంటినుంచి అక్రమంగా నిర్బంధించి తీసుకెళ్లారు. పోలీసుల అదుపులో ఉన్న జగ్గు, అతనికి మద్దతుగా వచ్చిన మరి కొందరు టిడిపి కార్యకర్తలపై తోపుదుర్తి గ్యాంగ్ కళ్లెదుటే మారణాయుధాలతో దాడిచేసినా అధికార పార్టీకి గులాంగిరీ చేస్తున్న దద్దమ్మ పోలీసుల కళ్లకు కన్పించలేదు. తోపుదుర్తి సైకోబ్యాచ్ వీరంగం, సికెపల్లి పోలీసుల వైఖరిని నిరసిస్తూ మాజీమంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరాం నేతృత్వంలో ఆదివారం పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగాక విధిలేని పరిస్థితుల్లో చందుపై నామమాత్రపు బెయిలబుల్ కేసు నమోదుచేశారు. తమ అధినేతలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అనంతపురంలోని చందు ఇంటి ముట్టడికి వెళ్లిన టిడిపి నేతలను మాత్రం ఉగ్రవాదులమాదిరి అరెస్టు చేసి పోలీసువాహనాల్లో కుక్కి స్టేషన్‌కు తరలించారు. తాజాగా నెలకొన్న పరిణామాలపై అనంతపురం టిడిపి నేతలు సోమవారం జిల్లా ఎస్పీ ఫకీరప్పను కలిసి వినతిపత్రం సమర్పించారు. నిందితులను వదిలి బాధితులపై కేసులు పెట్టడంలో నయా ట్రెండ్ సృష్టిస్తున్న అనంతపురం పోలీసుల వైఖరి చూసి ప్రజాస్వామ్య వాదులు ముక్కున వేలేసుకుంటున్నారు.

## చందు ఇంటిముట్టిడికి టిడిపి నేతల యత్నం

టిడిపి అధినేతలు చంద్రబాబునాయుడు, లోకేష్‌లపై మానవమృగం తోపుదుర్తి చందు చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ యువనేతల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీరాం చినబాబు (తెలుగుయువత), ఎంఎస్ రాజు(ఎస్సీ సెల్), దూండీ రాకేష్(వాణిజ్య విభాగం), గొట్టుముక్కల రఘురామరాజు(టిఎన్ టియుసి), పంతగాని నరసింహప్రసాద్‌లు సోమవారం అనంతపురం చేరుకున్నారు. కొంతమంది కార్యకర్తలను వెంటబెట్టుకొని వారు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి అలియాస్ చందు ఇంటి ముట్టడికి ప్రదర్శనగా బయలుదేరారు. టిడిపి నేతలు చందు ఇంటి సమీపానికి చేరుకునే సరికి పెద్దఎత్తున పోలీసులు అక్కడకు చేరుకున్నారు. తోపుదుర్తి సోదరులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేసి పోలీసు వ్యాన్ లో త్రీటౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. నేతలను అరెస్టు చేసే క్రమంలో ప్రత్యేక పోలీసు బలగాలు టిడిపి నేతలపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. తెలుగు యువత నేతలు, కార్యకర్తలను లాగిపడేశారు. పోలీసుల దెబ్బలకు టీఎన్టీట్యుయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామరాజు స్పృహ తప్పిపడిపోయారు. వ్యాన్లు ఎక్కించాక కూడా తెలుగు యువత నేతలను పోలీసులు కొట్టారు. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో నేతలను యువనేత పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ యువనాయకులను ఉదయం అరెస్ట్ చేసి రాత్రివరకు వదలకపోవడంతో అనంతపురం పోలీసు స్టేషన్ ఎదుట టీడీపీ కార్యకర్తలు ధర్నాకు దిగారు.

## ఇకపై చర్యకు ప్రతిచర్య తప్పదు!

వైసీపీ నేతలు ఇష్టమొచ్చినట్టు దూషణలకు పాల్పడితే అది వాక్ స్వాతంత్రమా.. మేము ఆవేశంలో చిన్న మాట మాట్లాడితే నేరమా.. ఇది ఏ రాజ్యంగంలో చెప్పారని ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఇంటి ముట్టడికి వెళ్తున్న తెలుగు యువత నాయకులను పోలీసులు అడ్డుకుని బలవంతంగా 3వ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ స్టేషన్‌కు వచ్చి నాయకులను పరామర్శించారు.

అనంతరం శ్రీరామ్ మాట్లా డుతూ తమ అధినేత చంద్రబాబును దూషించిన వ్యక్తులపై వారికి ఆగ్రహావేశాలు ఏమాత్రం తగ్గడం లేదని.. అరెస్టులు చేసినా వెనక్కు తగ్గమని తెలుగు యువత నాయకులంటున్నారని తెలిపారు. జాకీ పరిశ్రమ వారి బెదిరింపుల వలన పోయిందని ఆరోపణలు వస్తే, కాదని నిరూపించుకోవాల్సింది పోయి ఇష్టానుసారం దూషిస్తున్నారని శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై జగ్గు లాంటి కొందరు వ్యక్తులు స్పందిస్తే కేసులు పెడుతున్నారని విమర్శించారు. వారికున్న స్వేచ్ఛ మాకు ఉంటుంది కదా అని ప్రశ్నించారు. పైగా చందు చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే సమర్థించుకుంటున్నారని.. ఇక నుంచి మీరు అనే మాటలకు మా వైపు నుంచి అదే స్థాయిలో స్పందన ఉంటుందని.. ఇలా కేసులు పెట్టి బెదిరించాలని చూస్తే మా శ్రేణులు ఎక్కడా తగ్గరని హెచ్చరించారు. పోలీసులు ఇప్పటికైనా స్పందిస్తూ ఈ గొడవలకు ఆజ్యం పోసిన వ్యక్తుల మీద కేసులు నమోదు చేయాలని శ్రీరామ్ డిమాండ్ చేశారు.





# మరోసారి హత్యా రాజకీయాలు చేయాలని చూస్తున్నారు!

- ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులపై విరుచుకు పడ్డ టీడీపీ నేతలు
- మొత్తం ఘటనలపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

అనంతపురం(చైతన్యరథం), నవంబర్ 28: అనంతపురం జిల్లాలో వైసీపీ నాయకులు హత్యా రాజకీయాలు చేయాలని చూస్తున్నారని. దీనిని తెలుగుదేశం పార్టీ సహించేది లేదని ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ నేతలు హెచ్చరించారు. జాకీ పరిశ్రమ తరలిపోయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గంలో జరుగుతున్న తాజా పరిణామాలపై టీడీపీ నేతలు సోమవారం జిల్లా ఎస్పీ ఫక్కీరప్పకు ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రులు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్‌చౌదరి,పార్థసారథి, ఈరన్న,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి పలు నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు ఎస్పీని కలిశారు. ఎమ్మెల్యే బెదిరింపుల వల్లే జాకీ పరిశ్రమ పోయిందని మేము విమర్శిస్తే.. దీనిపై ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డితో పాటు ఆయన సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి స్థాయిమరచి చంద్రబాబు,రామకృష్ణ, సోము వీర్రాజు, రామోజీరావు, రాధాకృష్ణ, బీఆర్ నాయుడుల తో పాటు పరిటాల కుటుంబంపై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని తెలిపారు. అసభ్య పదజాలంతో దూషించారని.. ఇది కూడా మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారమైందన్నారు. అలాగే గంటాపురం జగ్గు అరెస్టుపై పోలీసులు వ్యవహరించిన తీరు, వైసీపీ నాయకుల దాడుల గురించి ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు.

## మొద్దుశీను హత్యవెనుక
# తోపుదుర్తి సోదరుల పాత్ర

**- మాజీమంత్రి పరిటాల సునీత**



జిల్లా ఎస్పీని కలసిన అనంతరం మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ చంద్రబాబు లాంటి పెద్ద వ్యక్తులను ఇష్టానుసారం దూషిస్తేవారిపై నామమాత్రపు కేసులు పెట్టారని.. అదే మావాళ్లు అన్నమాటలకు 307కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు వైసీపీ నాయకుల్లా వ్యవహరిస్తున్నారని.. ఇష్టానుసారం కేసులు నమోదు చేయడం, బెదిరింపులకు పాల్పడటం చేస్తున్నారని అన్నారు. రామగిరి సీఐ చిన్న గౌస్ గురించి ప్రత్యేకంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తోపుదుర్తి చందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని.. చంద్రబాబును విమర్శించే స్థాయి నీకు లేదంటూ హితవు పలికారు. ఆ రోజు పరిటాల రవిని చంపించింది వైఎస్ అన్న విధంగా చందు మాట్లాడారని... అనుకుంటే మొద్దుశీను ద్వారా చంద్రబాబును కూడా చంపించి ఉండేవారమంటున్నారంటే ఈ రెండు హత్యల వెనుక ఎవరి పాత్ర ఉందో తెలుస్తోందన్నారు. మొద్దుశీను హత్యలో ప్రకాష్‌రెడ్డి సోదరులకు పాత్ర ఉందంటూ ఆరోపించారు.

# పోలీస్ వ్యవస్థపై నమ్మకం పోతోంది

**- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు**



చంద్రబాబు, లోకేష్ లాంటి నాయకులనే టార్గెట్ చేస్తామంటూ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులు అంటున్నారంటే.. వారి మనస్థత్వం ఎలా ఉందో అర్ధం చేసుకోవచ్చని కాల్వ శ్రీనివాసులు ఉన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రత్యర్థులను భయపెట్టి దాడులుచేసి రాజకీయాలు చేయాలని చూస్తుంటే... దీనికి వైసీపీ నేతలు మద్దతు తెలుపుతారా అంటూ ప్రశ్నించారు.రాజకీయ నాయకులంటే అసహ్యంకల్గే విధంగా చందులాంటి వ్యవహరిస్తున్నారన్నారు. రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మీరు స్వేచ్ఛగా తిరగ్గలరా అని ప్రశ్నించారు. ఆరోజు చంద్రబాబు అడ్డు చెప్పినా టిడిపి కార్యకర్తలు ఆగే పరిస్థితి ఉండదన్నారు. అనంతపురం జిల్లాలో ఇప్పుడు తమ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఎప్పుడూ చూడలేదన్నారు.

# తప్పుడు పోలీసులపై విచారణకు కమిషన్ వేస్తాం

**-పీఏసి ఛైర్మన్ పయ్యావుల కేశవ్**



నారా లోకేష్‌ను చంపుతామంటూ ప్రత్యక్షంగా చెబుతున్నా.. పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ అనే పదానికి ఈ ప్రభుత్వంలో అర్థం మార్చేశారని.. పోలీసు అధికారులు, సలహాదారుల కాల్ లిస్ట్ తీస్తే అసలు రంగు బయటపడుతుందన్నారు. సీఎంఓ కార్యాలయం చెప్పినట్టు పోలీస్ వ్యవస్థ పని చేస్తోందన్నారు. రాజ్యాంగేతర శక్తుల నుంచి పోలీసు వ్యవస్థకు విముక్తి కలగాలన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తప్పుచేసిన పోలీసులపై ఒక కమిషన్ వేస్తామని, వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు.

# పరిటాల రవిని చంపింది జగనే!

- ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి
- జగ్గాకు పరిటాల సునీత పరామర్శ
- ఇకపై కేసులకు భయపడేదిలేదు: బీకే పార్థసారథి



అనంతపురం(చైతన్యరథం), నవంబర్ 28: పరిటాల రవిని చంపింది అప్పట్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన కుమారుడు వైఎస్ జగన్ అని ఆ రోజు నుంచి మేము చెబుతూనే ఉన్నామని... తోపుదుర్తి చందు వ్యాఖ్యల మీద నిజమని తేలిపోయిందని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసుల తప్పుడు కేసులతో అరెస్టయి ధర్మవరం సబ్ జైలులో ఉన్న గంటాపురం జగ్గును మాజీమంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ్‌రెడ్డితో పాటు పార్టీ సీనియర్ నేతలు బికె పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ తోపుదుర్తి చందు చేసిన వ్యాఖ్యల మీద రాప్తాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని.. అయితే దానిని చెత్త బుట్టలో పడేశారన్నారు. కానీ చంద్రబాబుని దూషించారన్న ఆవేశంలో గంటాపురం జగ్గు ఏదో మాట్లాడితే అర్ధరాత్రి వెళ్లి అరెస్టులు చేశారన్నారు. అదే రోజు రాత్రి వైసీపీ నాయకులకు చెప్పి.. దాడులు చేయించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ధర్మవరం పోలీసులు ఉండగా, జగ్గును అరెస్టు చేసేందుకు చెన్నేకొత్తపల్లి పోలీసులు ఎందుకు అత్యుత్సాహం ప్రదర్శించారని ప్రశ్నించారు. అందుకే చెన్నేకొత్తపల్లి ఎస్ఐతో పాటు రామగిరి సీఐను సస్పెండ్‌చేయాలని ఆమె డిమాండ్‌చేశారు. మరోవైపు ఇలాంటి వ్యాఖ్యలుచేసిన చందును జిల్లా బహిష్కరణ చేయాలన్నారు. గతంలో పరిటాల రవిని చంపిన మొద్దుశీనుకు వైఎస్ చెప్పిఉంటే చంద్రబాబును కూడా చంపి ఉండే వారని నిజాలుచెప్పారన్నారు. ఆరోజు నుంచి మేము చెబుతున్న విధంగా ఈ హత్యల వెనుక వైఎస్ ఆయన కుమారుడు జగన్, ప్రకాష్‌రెడ్డి సోదరులు ఉన్నారని ఆరోపించారు. ఇప్పుడు లోకేష్‌ను టార్గెట్ చేస్తామని అంటున్నారని.. లోకేష్‌కు అండగా లక్షలా దిగా టీడీపీ శ్రేణులు ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సునీత అన్నారు.

**కేసులకు భయపడం: మాజీ ఎమ్మెల్యే పార్థసారథి**

తోపుదుర్తి చందు ముందు చంద్రబాబును దూషించారని ఆయనపై చర్యలు తీసుకోకుండా జగ్గు ను అరెస్ట్ చేయడం అంటే పోలీసులు ఎంత ఏక పక్షం గా వ్యవహరిస్తున్నారో అర్థమవుతోందన్నారు. అందుకే వారిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఇలాంటి కేసులు పెట్టి మమ్మల్ని భయపెట్టాలని చూస్తున్నారని.. అది ఎప్పటికీ సాధ్యం కాదని మేము కేసులకు భయపడమని పార్థ సారధి తేల్చి చెప్పారు. చందుకు సంఘీభావం తెలిపినవారిలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కళ్యాణదుర్గం, శింగనమల నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు ఉమామహేశ్వర నాయుడు, బండారు శ్రావణి తదితరులు ఉన్నారు.



## కేసుల్లో పక్షపాతమెందుకు?

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాలు ఒకరినొకరు విమర్శించుకోవడం సహజంగా ఉంటుందని.. కానీ ఇళ్లలో ఉన్న మహిళల మీద కూడా విమర్శలుచేసే నీచస్థాయికి వైసీపీ నేతలు వెళ్లారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ చందు మాట్లాడిన మాటలేనన్నారు. ఈరోజు టీడీపీ నాయకులు ముందుకు కదలాలంటే 30యాక్ట్ అంటూ అడ్డుకుంటారని.. కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైసీపీ నేతలమీద అయితే బెయిలబుల్ కేసులు.. మాకు అయితే నాన్‌బెయిలబుల్ కేసులు పెడతారా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా సీఎం జగన్ వీటిపై స్పందించి.. నాని, వంశీ, చందు లాంటి వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఫ్యాక్షనిస్టులా పాలన సాగిస్తున్న జగన్

- మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం కానీ.. ఇలా కక్ష సాధింపులకు పాల్పడే సీఎం జగన్ ను చూస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అన్నారు. ఎవరైనా బహిరంగసభల్లో మాట్లాడినా వారిపై అక్రమ కేసులు పెట్టారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు తోపుదుర్తి బ్రదర్స్ మాట్లాడిన మాటలపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. చంద్రబాబు ఆరోజు ప్రతికార చర్యలు ప్రోత్సహించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు. ప్రతిపక్షాలను అడుగడుగునా అడ్డుకుంటూ రాజ్యాంగాన్నే కాలరాస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరిగే ప్రతి హింసకు వైసీపీ నేతలే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. లోకేష్ పాదయాత్ర చేస్తానని ప్రకటించడం వల్లే ఇలాంటి వ్యాఖ్యలు మాట్లాడుతున్నారన్నారు.





## రవి హత్యలో భాగముందని ఒప్పుకున్నట్లేగా?

- మాజీ ఎమ్మెల్యే ఉమామహేశ్వర నాయుడు

మొద్దుశీనుకు చెప్పి ఉంటే ఆరోజే చంద్రబాబును చంపి ఉండేవాడని చెబుతున్నారంటే.. పరిటాల రవి హత్య వెనుక మీ పాత్ర ఉందని ఒప్పుకున్నట్లే కదా అని కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడు ప్రశ్నించారు.

చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడిన మాటల మీద పోలీసులు కేసులు నమోదుచేసి విచారణ చేయా లన్నారు. నారా లోకేష్ జోలికి వస్తే లక్షలాది మంది టీడీపీ శ్రేణులు ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు.

# పూలేకు చంద్రబాబునాయుడు నివాళి



హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 28: సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలుగు దేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు హైద రాబాద్‌లోని ఆయననివాసంలో పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించారు. అణగారిన వర్గాల కోసం అహరహం పాటుపడిన పూలే నేటితరం యువతకు ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు.

**లోకేష్ నివాళులు**

సామాజిక విప్లకారుడు, అణగారిన వర్గాల ఆశా జ్యోతి జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి యువనేత నారా లోకేష్ ఘనంగా నివా ళులర్పించారు. తన జీవితమంతా అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితంచేసిన మహనీయుడు పూలే. సమాజంలో నిరక్షరాస్యత, మూఢ విశ్వాసాలు, అంట రానితనంపై అలుపెరుగని పోరాటంసాగించారు. మహిళోద్ధరణకి ఉద్యమించిన పూలే మహాశయుని ఆశ యసాధనకి కృషి చేయడమే ఆయనకి మనం ఇచ్చే ఘననివాళి అని అన్నారు.



# సాక్షి పత్రికలో ప్రభుత్వ మోసపూరిత ప్రకటన

- ప్రకటనలకు కోట్ల రూపాయల ప్రజాధనం వృధా
- వ్యవసాయ రంగాన్ని నాశనం చేసిన జగన్‌రెడ్డి
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

అమరావతి, నవంబరు 28(చైతన్యరథం): సాక్షి పత్రికలో ప్రభుత్వం ఇచ్చిన ప్రకటన పూర్తిగా మోసం అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పా రు.జూమ్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా..జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నేడు సాక్షి, ఈనాడులో ఫుల్‌పేజ్ ప్రకటన ఇచ్చింది. ఇందులో తామేదో ఘనకార్యాలు చేసినట్లుగా రాసుకున్నారు. అన్నీ తప్పుడు లెక్కలు ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం రావ డం రాష్ట్రానికి దురదృష్టకరం. సున్నా వడ్డీ కోసం రూ.160కోట్ల 55లక్షలు, ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.39కోట్ల 39లక్షలు ఇచ్చామని గొప్పలు చెప్పుకు న్నారు. తెలుగుదేశం హయాంలో రైతు రుణం చెల్లిం చేటప్పుడు లక్ష రూపాయలు తీసుకుంటే లక్ష కట్టేస్తే చాలు. ప్రభుత్వమే వడ్డీ కట్టేది. అయితే ఇప్పుడు రైతు వడ్డీతో పాటు అసలు చెల్లించాల్సి వస్తోంది. తెలుగు దేశం హయాంలో 35 లక్షల మందికి రూ.1719.36 కోట్లు సున్నా వడ్డీ చెల్లించేల్లించాం. ఇప్పుడు ఈ సం వత్సరం 8లక్షల 22వేల మందికి ఇచ్చాం అంటున్నా రు. ఈ లెక్కన వన్ ఫోర్త్‌కు పడిపోయింది. ఎవరైనా రైతు ఇబ్బందుల్లో ఉంటే డ్యూ డేట్ దాటిపోతే సున్నా వడ్డీ వర్తించడంలేదు. సున్నావడ్డీ కింద ముందు ప్రభు త్వం కట్టాల్సింది కట్టాలి. ఆ తరువాత రైతులు రీయం బర్స్ మెంట్‌చేస్తారు. మీ జగనన్న ప్రభుత్వం ఈ మూ డేళ్ల 5 నెలల్లో రైతన్నలకు అందించిన సాయం రూ. లక్షా 37వేల 975 కోట్లు అని పత్రికల్లో పేర్కొన్నారు. ఇది పచ్చి మోసం. ధాన్యం కొనుగోలు రూ.48వేల 793 కోట్లు అనటం అన్యాయం. ఇతర పంటలకు రూ.7,156కోట్లు ఇచ్చామనడం పచ్చి మోసం. ఉచిత విద్యుత్ రూ.27,800 కోట్లు అనడం దగా. ఆక్వా రైతులకు కరెంటు సబ్సిడీ రూ.2,647 కోట్లు అనడం రైతులను మోసం చేయడమే. పగటిపూట నాణ్యమైన విద్యుత్ అందించామని చెబుతున్నారు. అసలు ఎండా కాలంలో కరెంటు సరఫరానే చేయలేదు. వైసీపీ ప్రభు త్వం 9గంటలు కరెంటు 12గంటలు సరఫరా చేస్తా మని చెప్పి 7గంటలు మాత్రమే ఇచ్చారు. దానికి రూ.



17వందల కోట్లు ఖర్చుపెట్టామనడం కూడా మోసమే.

**ప్రకటనలకు కోట్ల రూపాయల ప్రజాధనం వృధా**

కోట్ల రూపాయలు అడ్వర్ టైజ్ మెంట్లకు తగలేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలుకి రూ.48వేల 793కోట్లు, ఇతర పంటలకు రూ.7,156కోట్లు ఇచ్చామనడం పచ్చి మోసం. రెండూ కలిపి రూ.58వేల 950కోట్లు ఉచితంగా రైతు లకు ఇస్తున్నామని చెబుతున్నారు. ఇంత మోసం ఎక్క డా ఉండదు. రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లింగ్ వేసి ఎఫ్ సీఐకి అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుంటున్నారు. సివిల్ సప్లయిస్ ద్వారా ఇవ్వాల్సినవారికి ఇచ్చుకుంటున్నారు. ప్రజలకు సరఫరా చేస్తున్నారు. అంతేగానీ పండించిన పంటకు ఎంఎస్ పీకి ఇచ్చేందుకు దిక్కులేదు. రైతు ధాన్యం కొలిస్తే ఆరు నెలలకు కూడా డబ్బులు రావడంలేదు. నెల్లూరు జిల్లాలో 7నెలలైంది. డబ్బులు ఇవ్వలేదు. ఈ మూడున్నర సంవత్సరాల్లో రూ.లక్షా 37వేల 975 కోట్లు రైతులకు ఉచితంగా ఇచ్చామనడం, పత్రికల్లో పేర్కొనడం సిగ్గుచేటు. మొత్తం లెక్క వేస్తే రూ. లక్షా 3 వేల 300కోట్లు వచ్చింది. కష్టాల్లో ఉన్న అన్నదాత లను ఆదుకోవాల్సిన జగన్‌రెడ్డి మోసపూరిత ప్రకటన లతో వంచిస్తున్నారు. గత ప్రభుత్వం ధాన్యం సేకరణ చేసి రూ.960 కోట్లు అప్పు పెట్టినట్లు, గత ప్రభుత్వం కరెంటు బాకీలు రూ.8,840కోట్లు ఉన్నాయని చెబు తున్నారు. రాజశేఖర్‌రెడ్డి చేసి పోయిన అప్పు రోశయ్య కట్టారు. రోశయ్య చేసిన అప్పు కిరణ్‌కుమార్‌రెడ్డి కట్టా రు. కిరణ్‌కుమార్‌రెడ్డి మిగిల్చిపోయిన అప్పులు చంద్ర బాబు కట్టారు. రూ.10లక్షల కోట్లు అప్పు చేస్తున్నారు. ఈఅప్పు ఎవరు కడతారు? మీరు చేసే పాపానికి వచ్చే ప్రభుత్వం కట్టాల్సిన అవసరముంది. మైక్రో ఇరిగేషన్ ను ఆపేశారు. బిందు తుంపర్ల సేద్యం ఆపేశారు. బిందు తుంపర్ల సేద్యానికి,సూక్ష్మసేద్యం, పండ్ల తోటల పెంపకంకు రూ.12 వందల కోట్లు ఇచ్చారు. తెలుగు దేశం హయాంలో సూక్ష్మ సేద్యానికి 5 సంవత్సరాల్లో రూ.4వేల కోట్లు ఖర్చుచేశాం. మూడున్నర సంవత్సరా ల తర్వాత డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్‌కు రూ.12 వందల 64కోట్లు ఖర్చు చేసినట్లు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారు. ఖర్చుచేసింది రూ.600కోట్లు. వైఎస్ ఆర్ యంత్రసేవాపథకంకు రూ.690కోట్లు ఖర్చు చేసి నట్లు చూపిస్తున్నారు.రూ.3వందల కోట్లుకూడా ఖర్చు చేయలేదు.మేము రూ.15వందల కోట్లు ఖర్చుచేశాం.

**వ్యవసాయ రంగాన్ని నాశనం చేసిన జగన్‌రెడ్డి**

జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నాశనంచేశారు. మైక్రో ఇరిగేషన్ కుప్పకూలి పోయింది. సూక్ష్మ పోషకాల పంపిణీకి మేం పెద్దపీట వేశాం. రైతు భరోసా పేరుతో జగన్‌రెడ్డి రైతును దగా చేస్తున్నారు. రైతు భరోసా కింద రూ.13,500 ఇస్తాన ని రూ.7,500 ఇచ్చారు. 52 లక్షల మంది రైతులకు రూ.25వేల 970 కోట్లు ఇచ్చామంటున్నారు. దాంట్లో 50శాతం ఇంచుమించు 50శాతం సెంట్రల్ గవర్న మెంటు డబ్బు ఉంది. మేం రైతు రథం పథకం కింద ట్రాక్టర్లు ఇచ్చాం. ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు ఇవ్వడం నేరం. ప్రజల్ని మోసం చేయడమే. వైసీపీ నాయకులు రైతుల పొలాల్లోకి వెళ్లి పరిశీలించడం లేదు. జగన్మోహన్‌రెడ్డికి రైతులంటే ద్వేషం. రైతులంటే పడదు. అన్నంపెట్టే రైతుల కష్టం జగన్‌కు తెలియదు. ఉచిత కరెంటు ఇప్పటి ప్రభుత్వం ఇచ్చేది కాదు. ఎప్పు టి నుంచో ఇస్తున్నారు. ఇచ్చిన అడ్వర్ టైజ్ మెంట్‌ను వెనక్కి తీసుకోవాలి. పక్క రాష్ట్రం తెలంగాణలో ఎకరా కు రూ.10 వేలు చొప్పున ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు పథకం ఇస్తుంటే, మన రాష్ట్రంలో రైతు భరోసాపథకం కింద రూ.7,500 ఇవ్వడం మోసం కాదా? తెలంగాణలో 24గంటలు విద్యుత్ సరఫరా ఇస్తుంటే మన రాష్ట్రంలో 7గంటలే విద్యుత్ ఇస్తున్నారు. వెంటనే పత్రికల్లో ఇచ్చిన ప్రకటనను వెనక్కి తీసుకోవాలి. తీసుకోకుంటే ప్రజల దృష్టిలో భ్రష్టుపట్టి పోతారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు.

# అహంకారంతో మదమెక్కి మాట్లాడుతున్నారు

- పరదాల మాటున తిరిగే పిరికిపంద జగన్
- నేరస్థులను కాపాడుతున్న వైసీపీ నేతలు
- మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

**అమరావతి, నవంబరు 28(చైతన్యరథం):** పరదాల మాటున తిరిగే పిరికిపంద జగన్ అని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయనమాటలు యథాతథంగా...అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి మితి మీరి ప్రవర్తిస్తున్నారు. చంద్రబాబు, లోకేష్, కొన్ని పత్రికలు, న్యూస్ ఛానళ్లపై చేసిన వ్యాఖ్యలు అమానవీయం.జాకీ కంపెనీ వైసీపీ నాయకుల వల్లే పోయిందంటే తప్పా? ఇంత కడుపు మంట ఎందుకు? అది వారిని బాధించినట్లు ఎలా అవుతుంది? 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి జెడ్‌ప్లస్ కేటగిరిలో ఉన్న చంద్రబాబును వైఎస్ చెప్పివుంటే మొద్దు శీను చంపేవాడని చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడం అతని ఫ్యాక్షనిజాన్ని తెలియజేస్తోంది. ఫ్యాక్షనిజం మొదలు పెడితే లోకేష్‌ని టార్గెట్ చేస్తామనడం ఎంత ధైర్యం? వీరు మాట్లాడుతున్న భాష జుగుప్సాకరంగా ఉంది. పత్రిక ల్లో ఒకటి, రెండు సార్లు వస్తేనే ఇంతగా బాధపడు తున్న వైసీపీ నాయకులు అవినీతి పుత్రిక సాక్షి చెత్త పత్రికలో 10 సంవత్సరాలుగా చంద్రబాబు, లోకేష్, తెలుగుదేశంపై ఇష్టారాజ్యంగా రాస్తూవస్తున్నారు. మాకెంత బాధ ఉంటుందో ఆలోచించాలి. పత్రికల్లో వచ్చినదానిపై వివరణ ఇవ్వాలి. వాళ్లను చంపుతాం, వీళ్లను చంపుతాం అని అవాకులు,చవాకులు మాట్లా డుతున్నారు. చంద్రబాబు కూడా చంపండని చెప్పి వుంటే పాదయాత్రలు చేసేవారా?అధికారంలోకి వచ్చేవారా? నేడు మీరు ఇలా మాట్లడగలిగేవారా? చంద్రబాబుకు మీలాంటి మనస్తత్వం లేదు.



అహంకారంతో మదమెక్కి మాట్లాడుతున్నారు

వైసీపీ నేతలు అవినీతితో వేల కోట్లు సంపాదించుకొని అహంకారంతో మదమెక్కి మాట్లాడుతున్నారు. లోకేష్ వారికి ఉగ్ర నరసింహుడి రూపంలో కనపడుతున్నారు. భయంతో వారి ప్యాంట్లు తడుస్తున్నాయి. బాబాయిని చంపి గొడ్డలి పోటును గుండె పోటుగా చిత్రీకరించారు. 2003లో అలిపిరి సంఘటన జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు మీద నక్సల్స్ 23 క్లైమోర్ మైన్స్ పేల్చారు. వెనకుండి చేయించింది ఎర్రచందనం స్మగ్లర్ ఎర్ర గంగిరెడ్డి కాదా? ఆనాడు చంద్రబాబు ఉన్న కారు 20 అడుగుల ఎత్తుకు ఎగిరి కిందపడ్డా ఆయనకు ఏమీ కాలేదు. వైసీపీ నాయకులు అవినీతిలో కూరుకుపోయి, హత్యా రాజకీయాలలో నిండా మునిగిపోయారు. పేటీఎం బ్యాచ్‌తో తాడేపల్లి స్క్రిప్టును చదివిస్తున్నారు.

1997లో హైదరాబాద్ పోలీసులు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డిని అరెస్టుచేశారు. పరిశ్రమలు తరలడానికి వైసీపీ నాయకులనిర్వాకం,బెదిరింపు లేకారణం. పోలీసుల వైఖరి అత్యంత దారుణంగావుంది. వైసీపీ నాయకులకు, ప్రభుత్వంలోని పెద్దలకు వ్యతిరేకంగా మాట్లాడితే పోలీసుస్టేషన్‌లోనే చంపుతామని బెదిరిస్తున్నారు. వారివైఖరిపై డీజీపీ సమాధానం చెప్పాలి. భవిష్యత్తులో టీడీపీ నాయకులు కూడ వైసీపీలానే దాడులు చేయాలని సంకేతాలిచ్చినట్లుంది. వ్యవస్థల్ని కాపాడాల్సిన వైసీపీ నాయకులు నేరస్థులను కాపాడుతున్నారు. బరితెగించి వ్యవహరిస్తే రాష్ట్ర ప్రజలుఊరుకోరు. మైనింగ్,ఇసుక,లిక్కర్‌లలో దోపిడీచేసి రాష్ట్రాన్ని దోచుకొని సర్వనాశనంచేశారు. వైసీపీ కంపెనీలలో తయారు చేసే మద్యం తాగి వేలమంది చనిపోయారు. అనేక మంది కాళ్లు చేతులు పనిచేయక మంచాన పడ్డారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు.

## అప్పులతో రాష్ట్రం దివాళా

ఎనిమిదిన్నర లక్షలకోట్ల అప్పులు తెచ్చారు. రెండు లక్షల కోట్లకు లెక్కలు లేవు. రాష్ట్రాన్ని దివాలా తీయించారు. రాష్ట్రంలో సంక్షేమం లేదు. ఏ వర్గమూ సంతోషంగా లేదు. రాష్ట్రాన్ని దిక్కుదివాణం లేకుండా చేశారు. ఒకసారి అత్యాచారం జరిగితేనే ఇంతటిగోల చేస్తున్నారని మంత్రి రోజా చెప్పడం చాలాదుర్మార్గం. తెలుగుదేశం హయాంలో ఏచిన్న సంఘటన జరిగినా పెద్దగా గోలచేసిన మీరు ఆనాటి సంఘటనలు గుర్తు చేసుకోవాలి. నోరుపారేసుకునే ఈ చెత్తబ్యాచ్ చంద్రబాబు, లోకేశ్‌లను ఏమీ చేయలేరని గుర్తు పెట్టుకోవాలి. ప్రజలు వైసీపీ పట్ల కోపంగా వున్నారన్న సంగతి సర్వేల్లో కూడా తేలింది. అందుకే వ్యవస్థల్ని మార్చుకుంటున్నారు, ఏం మార్చుకున్నా ప్రజలు క్షమించరు. అసభ్యంగా మాట్లాడే ఊరకుక్కల్ని ప్రజలు తరుముతారు. వారికి ఇవేచివరి ఎన్నికలు. 170నియోజకవర్గాల్లో టీడీపీ, 170 నియోజకవర్గాల్లో జనసేనపోటీ చేయమని చెప్పడానికి మీరెవరు? మా ఇష్టం.

## టీడీపీ, వైసీపీ కలిసి పోటీ చేస్తే డిపాజిట్లు రావన్న భయం

మేం కలిసి పోటీ చేస్తే వైసీపీకి డిపాజిట్లు కూడా రావని భయపడుతున్నారు.ఎలాపోటీ చేయాలో మాకు బాగా తెలుసు.మిమ్మల్ని ఎలా పాతర వేయాలో కూడా మాకు బాగా తెలుసు. ప్రజలు కూడా మిమ్మల్ని సాగనంపడానికి సిద్ధంగా వున్నారు. వైసీపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని యరపతినేని శ్రీనివాసరావు హెచ్చరించారు.

# చింతలపూడిలో తెలుగుయువత పూజలు

చింతలపూడి(చైతన్యరథం), నవంబర్ 28: తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు మూడురోజుల పర్యటనతో విజయవంతం కావాలని ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు రెడ్డి సూర్యచంద్రరావు ఆధ్వర్యాన చింతలపూడి నియోజకవర్గంలోని మద్ది అంజనేయ స్వామి వారి క్షేత్రంలో 108 టెంకాయలు కొట్టి చంద్రబాబు నాయుడు గోత్రనామాలతో పూజచేయించారు.

ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ సాయి సత్యనారాయణ, జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగు యువత అధ్యక్షులు కోనేరు చంటి, జంగారెడ్డి మండల తెలుగు యువత ప్రెసిడెంట్ అనిల్, కామరకోట మండల తెలుగు యువత అధ్యక్షులు నాతి లక్ష్మీనారాయణ, చింతలపూడి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నత్త రవి, నియోజకవర్గ తెలుగు యువత సభ్యులు, తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఒక్కచాన్స్ అంటే మోసపోయాం!

## పీలేరులో తెలుగుమహిళ మాటమంతీ



పీలేరు (చైతన్యరథం), నవంబర్ 28: పీలేరు నియోజకవర్గం మేళ్లచెరువులో తెలుగు రాష్ట్ర మహిళా కార్యదర్శి పిల్లేల సుభద్రమ్మ అధ్వర్యంలో మాటమంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మహిళలు నేతల ఎదుట తమ గోడు విన్పించారు. జగన్మోహన్‌రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చి నష్టపోయామని, ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల తర్వాత ఇప్పటివరకు ఒక్క సారి కూడా కన్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై ప్రయాణం నరకంగా ఉందని, రేషన్ షాపుల్లో బియ్యం తప్ప ఏ ఒక్క వస్తువు కూడా ఇవ్వడం లేదని, ఇంటింటికి రేషన్ అంటూ అబద్ధాలు చెప్పి అష్టకష్టాలు పెడుతున్నారని వాపోయారు. కరెం టు ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, పన్నులు పెంచుకుంటూ బతుకు భారంగా మార్చారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇక్కడ ఎక్కువ శాతం చేనేత కార్మికులు ఉన్నారని, వారి వృత్తికి అవసరమైన ముడి సరుకులు విపరీతంగా పెంచడంతో రోజంతా కష్టపడినా పూట గడవడమే కష్టంగా మారిందన్నారు. ఈ కార్యక్రమం లో సావిత్రమ్మ, ఎల్లమ్మ, నాగరాజు, తొమ్మిదో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### నెల్లిమర్లలో....



నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలం ఎరుకొండ గ్రామంలో రామ మందిరం దగ్గర విజయనగరం పార్లమెంట్ మహిళ అధ్యక్షరాలు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో మాట మంతీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అనురాధ బేగం, పత్తికిల్లి సూర్యకుమారి, కిలాన పార్వతి, లెంక హైమావతి, బొంతు ఉమా, మంగమ్మ, చీకటి సుహాసిని, ఈపు మీనాక్షి, పొడుగు కృష్ణవేణి, పార్లమెంట్, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొనారు.

### బాపట్లలో...



బాపట్ల నియోజకవర్గంలోని బేతనియ కాలనీలో తెలుగు మహిళల ఆధ్వర్యాన మాట మంతీ కార్య క్రమం నిర్వహించారు. అక్కడి మహిళలు తాము ఎదు ర్కొంటున్న సమస్యలను నేతల ఎదుట ఏకరువు పెట్టారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో తెలుగు మహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### మంగళగిరిలో...



గుంటూరు జిల్లా మహిళ అధ్యక్షురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గం ఎర్రబాలెంలో మాటమంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి మహిళా కమిటీ సభ్యులు, రాష్ట్ర మహిళా నాయకులు హాజరై రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చైతన్యపర్చారు.

# బలహీన వర్గాల్లో చైతన్యం రగిలించిన విప్లవ జ్యోతి ఫూలే

### టీడీపీ జాతీయ కార్యాలయంలో ఫూలే వర్ధంతి

అమరావతి,నవంబరు 28(చైతన్యరథం): బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం నింపి, వారిలో చైత న్యం రగిలించిన విప్లవ జ్యోతి మహాత్మజ్యోతిరావు ఫూలే అని టీడీపీ నేతలు కొనియాడారు. మంగళగిరి లోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఫూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఫూలే చిత్రపటానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అనంతరం టీడీపీ జాతీయ కార్యా లయ కార్యదర్శి, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు మాట్లాడారు. సాంఘిక సమానత్వం, సామాజిక న్యా యం గురించి ప్రబోధించి బడుగు, బలహీనవర్గాల హక్కులకోసం పోరాడి,సాధికారతకు కృషిచేసిన మహ నీయుడు మహాత్మ జ్యోతిరావు ఫూలే అన్నారు. దేశం ప్రగతిపథంలో నడవాలన్నా, త్వరితగతిన సమాజంలో మార్పురావాలన్నా అది కేవలం విద్యద్వారానే సాధ్య మని తలచి తన భార్య సావిత్రిబాయి ఫూలేను చది వించి బాలికల పాఠశాలను ఏర్పాటుచేశారని తెలిపా రు. ఆమె ద్వారా స్త్రీలకు విద్యను నేర్పారన్నారు. టీడీపీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని



నరేంద్రబాబు, ప్రొఫెసర్ యామిని, హెచ్ ఆర్డీ సభ్యులు రాజేంద్రప్రసాద్, ఎస్పీ సాహెబ్, అహ్వాన కమిటీ సభ్యుడు హసన్ బాషా, పార్టీ సీనియర్ నేతలు దేవినేని శంకర్ నాయుడు, గోళ్ల ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతల సమస్యలపై గళమెత్తిన తెలుగురైతు

## రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నా

*(చైతన్యరథం నెట్ వర్క్ - అమరావతి)*

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలుగురైతు ఆధ్వర్యాన రైతులు గళంవిప్పారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి తక్షణమే సొమ్ము అందజేయాలని, ఇన్‌పుట్ సబ్సిడీ సొమ్ము జమ చేయాలని, స్థిరీకరణ నిధిని ఏర్పాటుచేయాలని, పంట నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిలో పరిహారం అందజేయాలని తదితర డిమాండ్లతో కలెక్టరేట్ల ఎదుట ఆందోళన చేపట్టిన రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయా ల్లో వినతిపత్రాలు సమర్పించారు.



### నర్సరావుపేటలో...

ఎన్నికల ముందు రైతు రాజ్యం తెస్తానన్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు శాపంగా మారారని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.వి ఆంజనేయులు ధ్వజమెత్తారు. నర్సరావుపేటలోని పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయం నుండి మాచర్ల నియోజకవర్గ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి, తెలుగు రైతు నాయకులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం అనంతరం పల్నాడు జిల్లా కలెక్టర్ తేటి శివ శంకర్‌కు రైతు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. దారు నాయక్, జిల్లా అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, రాష్ట్ర తెలుగు రైతు నాయకులు కోమటినేని శ్రీనివాసరావు, గుర్రం నాగ పూర్ణ చంద్రరావు, పెమ్మసాని నాగేశ్వరరావు, కడియం కోటి సుబ్బారావు, భాష్యం ఆంజనేయులు, వేముల వినోద్ రెడ్డి, ఆర్వేల్ల సుబ్బారావు, తోక వెంకట్రావు, రావిపాటి నాణయ్య, గోపాలం శివయ్య, మామిడి చంద్ర శేఖర్, కారుమంచి శివయ్య, పల్నాడు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కోటా నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### గుంటూరులో...

పంట నష్ట పోయిన రైతాంగానికి ఇన్సూరెన్స్ చెల్లించాలని, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కొన్న వారికి వెంటనే డబ్బులు చెల్లించాలని కోరుతూ... గుంటూరు జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు కళ్ళం రాజశేఖరరెడ్డి అధ్వర్యంలో గుంటూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమములో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బొంతు శివ సాం బిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతలపాటి రామారావు, తెలుగురైతు కో ఆర్డినేటర్ గింజు పల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, ఉపాధ్యక్షులు కుర్రి సుబ్బారెడ్డి, జిల్లా తెలుగదేశం పార్టీ ఉపాధ్యక్షులు జంపని హనుమంతరావు, రైతుజిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వీరయ్య, పతకమురి కోటేశ్వరరావు, మైల కోటేశ్వరరావు, ఇడుపులపటి వీరయ్య, పాములపాటి సాంబశివరావు, కోమటి లక్ష్మీనారాయణ, తరిగోపుల శ్రీని వాసరావు, పార శ్రీనివాసరావు, తోట చంద్రయ్య, పదాలసెట్టి శ్రీనివాసరావు, దాన బోయిన శ్రీను, వెలివెల్లి వెంకట సుబ్బారావు, ప్రత్తిపాడు మాజీ జెడ్పీటీసీ దక్కుమళ్ల భాగ్యారావు, గింజుపల్లి శివరాంప్రసాద్, నాగిశెట్టి నాగరాజు, చిన్నం శ్రీకాంత్, రావూరి నాగేశ్వరరావు, శిఖ నవీన్, మంద రవికుమార్, తెలుగు రైతు మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### అరకులో...

అరకు పార్లమెంటు తెలుగురైతు ఆధ్వర్యంలో టిడిపి నేతలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అరకు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్య క్షురాలు గుమ్మిడి సంధ్యారాణి అధ్యక్షతన,పార్వతీపురం ఇన్‌చార్జ్ బొబ్బి లి చిరంజీవి, కురుపాం నియోజకవర్గం ఇన్‌చార్జ్ తోయక జగదీశ్వరి, అరకు పార్లమెంట్ తెలుగు రైతు కమిటీ అధ్యక్షుడు దేవకోటి వెంకట నాయుడు,ప్రధాన కార్యదర్శి పాదిలాపు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు వెం కటనాయుడు, మధుసూదన్, మండలపార్టీ అధ్యక్షులు వేణుగోపాల్, శేఖర్, అక్కేన మధు, పిన్నింటి ఈశ్వరరావు, గురాన శ్రీరామమూర్తి, గొట్టాపు త్రినాధం, బురిడి వేణు, బత్తిలి శ్రీనువాసురావు, మరదాన కృష్ణంనాయుడు మజ్జి కృష్ణ మ్మెహన్, ముప్పాన రాము, హిమరిక నూక రాజు, బోను చంటి, పొట్నూరు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నా రు. ఏనుగులు, పులి సంచారం కారణంగా రైతులు, ప్రజలు భయ భ్రాంతులవుతున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు.





# అన్నదాతల సమస్యలపై గళమెత్తిన తెలుగురైతు




## కడపలో...

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ సాచివేత వైఖరిని నిరసిస్తూ కడప కలెక్టరేట్ ఎదుట తెలుగురైతు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు హరిప్రసాద్, కడప పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామి రెడ్డి, కడప పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి తుమ్మలూరు మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ లో వినతిపత్రి సమర్పించారు.

## అనంతపురంలో...



రైతు సమస్యలపై అనంతపురంలో తెలుగురైతు ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవ రెడ్డి, జిల్లా తెలుగు రైతు జనరల్ సెక్రెటరీ యుగంధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర నాయుడు, రఘునాథ్, అనంతపురం పార్లమెంట్ తెలుగు రైతు సభ్యులు నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విజయనగరంలో...

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విజయనగరం జిల్లాకలెక్టరేట్‌లో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు రైలు బలరాం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. సారిపాక సురేష్‌కుమార్, కోడూరు వెంకీనాయుడు, బోర భాస్కరరావు, దిండి రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మచిలీపట్నంలో...



మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, రైతుల సమస్యలపై కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చల్లా సీతా రామయ్య, చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం, కూనపరెడ్డి పెద్ది రాజులు, తుమాటి బసవశంఖరరావు, వీరంకి నాగమునేంద్రరావు, ఈమని రామాంజనేయులు, వంకా కాశిరావు, వేముల శివాజీ, గోపు వెంకటరమణ, బొర్రా కాశి, పామర్తి కన్య భాస్కరరావు, తెలుగుదేశంపార్టీ మచిలీపట్నం పార్లమెంటు ప్రచార కార్యదర్శి పివి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో...

తెలుగు రైతు కర్నూలు జిల్లా అధ్యక్షులు బి ఆదిశేషరెడ్డి, తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండవగల్ అయ్యన్న ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్‌కు రైతు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల విద్యుత్తు మోటార్లకు మీటర్ల అమర్చే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కర్నూలు పార్టీ కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదోని తెలుగు రైతు నాయకులు, టీఎన్ టీయుసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకర్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు అయ్యన్న, అసెంబ్లీ తెలుగురైతు కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హాస్టళ్లలో సమస్యలమేటపై టిఎన్ఎస్ఎఫ్ పోరుబాట

(చైతన్యరథం నెట్ వర్క్ - అమరావతి)

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై గళమెత్తుతూ టిఎన్ ఎస్ఎఫ్ ఆధ్వర్యాన చేపట్టిన సంక్షేమ హాస్టళ్ల పోరుబాట కార్యక్రమం విజవయంతంగా సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా టిఎన్ఎస్ఎఫ్ నేతలు హాస్టళ్లను సందర్శిస్తూ విద్యార్థులతో మమేకమవుతున్నారు. కొన్నిచోట్ల విద్యార్థులతో కలిసి నిద్రించి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్5న కలెక్టరేట్ల ఆందోళన చేపట్టనున్నట్లు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ పిలుపునిచ్చారు. ఈనెల 30వతేదీవరకు సంక్షేమ హాస్టళ్ల పోరుబాటు కార్యక్రమం కొనసాగుతుంది.

## మడకశిరలో...

మడకశిర పట్టణంలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర్ హాస్టల్‌ను టిఎన్ఎస్ఎఫ్ నేతలు సందర్శిం చారు. శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనానికి మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు కోరారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలతో పాటు జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి నివాసాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వినయ్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సంతోష్ యాదవ్ సెక్రటరీ గోపాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపాల్ కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## అరకులో....



సంక్షేమ హాస్టల్ పోరు బాటలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కొత్తూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ ఎఫ్ కార్యదర్శి వనుగు త్రినాధ్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో మెడికల్ క్యాపు నిర్వహించి విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా తగ్గిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో అనేక పాఠశాలల్లో నాడు-నేడు ద్వారా ఎటువంటి అభివృద్ధి పనులు జరగడం లేదని అన్నారు.

## ఆముదాలవలసలో...



సంక్షేమ హాస్టల్ల పోరు బాట కార్యక్రమంలో భాగం గా శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజక వర్గంలోని ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్‌ను టిఎన్ ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష, అధికార ప్రతినిధి గుర్రాల సుమంత్, శ్రీకాకుళం నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి గిరిజా శంకర్, టీఎన్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాయచోటిలో...



సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందని టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ ఆరోపించారు. సంక్షేమహాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా రాయచోటి పట్టణంలోని అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్నసాంఘిక సంక్షేమశాఖ ఎస్సీ హాస్టల్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు కటారి శివయాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు నీలం దేవేంద్ర,నియోజకవర్గ నాయకులు శ్రావణ్,సాయి, అంజనేయులు,చంద్ర పాల్గొన్నారు.

## పాడేరులో...

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పాడేరు అసెంబ్లీ పరిధిలోని చింతపల్లి డిగ్రీ కాలేజ్ ని టిఎన్ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. పాడేరు టి ఎన్ ఎస్ ఎఫ్ అసెంబ్లీ అధ్యక్షులు వెంకట్ డిగ్రీ కళశాలలో మెనూని పరిశీలించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పాడేరు విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో...

కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలో సంక్షేమహాస్టళ్ల పోరుబాటలో భాగంగా బీసి బాలికల వసతి గృహాన్ని టిఎన్ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బిటి రామచంద్రనాయుడు, అద్దాల శ్రీరామ్ విద్యార్థినులను కలుసుకొని సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థినులు మాట్లాడుతూ నీటివసతులు సరిగ్గాలేవని,కలుషిత నీరు తాగడంవల్ల అనారోగ్యం పాలవుతున్నామని,డ్రైనేజీలులేక రోగాలుబారిన పడుతున్నామని వాపోయారు.

## కావలిలో...



వైసీపీ మూడున్నరేళ్ళ పాలనలో మెస్, కాస్మొటిక్ చార్జీలు ఒక్క రూపాయి పెంచలేదని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ అమ్రుల్లా, చెరుకూరి నవీన్, శివ కుమార్ ఆరోపించారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అమ్రుల్లా ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ను సందర్శించారు.

## జమ్మలమడుగులో...

టీ.ఎన్.ఎస్.ఎఫ్ సంక్షేమహాస్టల్ల పోరుబాట కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని మైలవరం మండల ప్రభుత్వ బిసి బాలుర కళాశాల హాస్టల్‌ను నేతలు సందర్శించి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంట్ అధ్యక్షులు గొరిగెనూరు సుధీర్‌రెడ్డి,టిఎన్ఎస్ఎఫ్ జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షుడు తలారి రంగనాథ్,పార్లమెంట్ కార్యదర్శి భానుప్రకాశ్, ఉపేంద్ర తిరుమలేష్, పార్థసారథి, సంతోష్ రెడ్డి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణం

తెలంగాణ తెలుగు దేశం పార్టీ

హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్ భవన్‌లో మహాత్మజ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తెలంగాణా టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్



# మహిళా సమస్యలపై పోరాటం ఉధృతం చేయాలి

- మహిళా సమస్యలపై పోరాటం ఉధృతం చేయాలి
- తెలుగుమహిళలతో భేటీలో కాసాని జ్ఞానేశ్వర్



హైదరాబాద్(చైతన్యరథం), నవంబర్ 28: తెలంగాణా రాష్ట్రంలో మహిళా సంక్షేమం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి ప్రదర్శిస్తోంది, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలుగుమహిళలు పోరాటాన్ని ఉధృతం చేయాలని టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ విజ్ఞప్తిచేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుమహిళ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహిళల సమస్యలపై చేపట్టాల్సిన ఆందోళనలపై చర్చించారు. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి,గత ఆరేళ్లలో పోక్సోకేసులు మూడురెట్లుపెరిగాయని తెలిపారు.ఆరేళ్లలోరాష్ట్రంలో మద్యం అమ్మకాలు కూడా మూడురెట్లు పెరిగాయన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు మహిళలకు ఎంతో గౌరవం ఇచ్చారు. మహిళా సాధికారిత దిశగా ఎన్నో కార్యక్రమాలను అమలుచేశారని చెప్పారు. ఎన్టీఆర్ హయాంలో అమలు చేసిన ఆడబిడ్డల ఆస్తిహక్కు ఇప్పుడు దేశ వ్యాప్తంగా అమలవుతోందని అన్నారు.

బాలికావిద్యకు తెలుగుదేశం ప్రభుత్వం ఎనలేని ప్రోత్సాహం ఇచ్చింది,హైస్కూలు విద్యార్థినులకు సైకిళ్లు ఇచ్చామని జ్ఞానేశ్వర్ చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. చంద్రబాబు హయాంలో 5.5లక్షల డ్వాక్రా గ్రూపులకు కార్పస్ ఫండ్ ఏర్పాటుచేసి వారి స్వావలంబనకు కృషిచేసినట్లు చెప్పారు. స్థానిక సంస్థల్లో మొట్టమొదటి సారిగా మహిళలకు రిజర్వేషన్లను టిడిపిఅమలుచేసిందని తెలిపారు. చంద్రబాబు హయాంలో మొట్టమొదటి సారిగా మహిళలను బస్ కండక్టర్లుగా నియమించారని చెప్పారు. దీపం పథకం కింద పెద్దఎత్తున గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు.డ్వాక్రా,డ్వామా, గృహిణి, రోషిణి, కిషోర్ బాలికా సంరక్షణ వంటి వినూత్న కార్యక్రమాలను అమలుచేసిన విషయాన్ని జ్ఞానేశ్వర్ గుర్తుచేశారు. టిడిపి హయాంలో మహిళల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లాలని కోరారు.

ఈ సమావేశంలో తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు తిరునగరి జ్యోత్స్న, రాష్ట్రపార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి జాటోతు ఇందిర, రాష్ట్రపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు సాయితులసి, అంజలీ గౌడ్, షకీలా రెడ్డి, పద్మా చౌదరి, కూర ధనలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శులు అన్నపూర్ణ, స్వప్న చౌదరి, రాష్ట్ర తెలుగుమహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాత,కొత్తల మేళవింపుతో విన్నింగ్ టీమ్!

**మహబూబ్ నగర్ సమీక్షా సమావేశంలో జ్ఞానేశ్వర్**

హైదరాబాద్(చైతన్యరథం), నవంబర్ 28: పాత, కొత్తల మేళవింపుతో విన్నింగ్ టీమ్‌ను ఏర్పాటు చేస్తామని టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్లో సోమవారం మహబూబ్ నగర్ పార్లమెంటుపార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. సమావేశంలో నూతన అధ్యక్షుడు, కమిటీల నియామకం, పార్టీ సభ్యత్వ నమోదు, బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలోని వార్డుల నుంచి స్థానిక సంస్థలకు ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తామని అన్నారు. కిందిస్థాయినుంచి పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. గ్రామస్థాయి నుంచి కష్టపడే కేడర్ ను ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో తప్పనిసరిగా 35వేల సభ్యత్వం చేయాలని అన్నారు. సభ్యత్వ నమోదు సమస్యలను అధిగమించడానికి 300మంది సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.ప్రతి పార్లమెంటుకు 14 మంది సభ్యత్వ నమోదు నిపుణులను పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.అందరి నుంచి అభిప్రాయాలు తీసుకుని పనిచేసే వ్యక్తులకే బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. వివిధ కారణాలవల్ల పార్టీని వీడిన వారినితిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తామని చెప్పారు. పాత, కొత్తల మేళవింపుతో పార్టీకి పునరోత్తేజం తెస్తామని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో గ్రామగ్రామాన టిడిపి జెండా ఎగరాలన్నదే తమ లక్ష్యమని, ఇందుకోసం నాయకులు, కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శులు మోపతయ్య, బాలకిషోర్ యాదవ్, నారాయణపేట ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు వినయ్ మిత్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలను విద్యకు దూరం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం

## నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట టిఎన్ఎస్ఎఫ్ ధర్నా



నిజామాబాద్ (చైతన్యరథం), **నవంబర్ 28:** ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులను కెసిఆర్ ప్రభుత్వం విద్యకు దూరం చేస్తోందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు ధ్వజమెత్తారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టీఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ నేతలు మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు, స్కాలర్షిప్ బకాయిలు దాదాపు 3300 కోట్లు నిధులు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో సిఎం కెసిఆర్ చెలగాట మాడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫీజు బకాయిల మీద ఆధారపడి చదువుకుంటున్న ఎస్సీ ఎస్టీ బీసీ, ఈబిసి, మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే దురుద్దేశంతోనే ఫీజుల విడుదల చేయడంలేదని ఆరోపించారు. ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు వివిధ కోర్సులను పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఉప ఎన్నికల మీదున్న శ్రద్ధ విద్యార్థుల మీద లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో పరిస్థితి దారుణంగా ఉందని, సరైన వసతులు లేక, మెస్ చార్జర్‌లు పెంచక పోవడంతో పౌష్టికాహారం అందక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు నరక కూపాలుగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని, ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డిజె.శివ, రాష్ట్ర కార్యదర్శి యూసుప్ బిన్ అబూద్, కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మోత రాజి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి సచిన్, తెలుగు యువత నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌బాబు, షేక్ అల్తాఫ్, అవద్, మాస్, అవెస్, రాజు, శ్రీనివాస్, రవళి, సంధ్య, మమత, రజని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.



మహబూబ్‌నగర్ పార్లమెంట్ టిడిపి నేత ఎస్‌కె సందాని మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న టిటిడిపి మాజీ అధ్యక్షుడు బక్కిన నర్సింహులు

# అధినేతలను కలిసిన డెలావేర్ కమిటీ నేత సత్య





అమరావతి (చైతన్యరథం), నవంబర్ 28: తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రశాఖ అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు డెలావేర్ ఎన్నారై తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సత్యనారాయణ(సత్య) పొన్నగంటి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల డెలావేర్ ఎన్నారై తెలుగుదేశం స్టేట్‌కమిటీని ప్రకటించినందుకు కమిటీ తరపున అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా కొత్త బాధ్యతలను స్వీకరించబోయే సభ్యులందరం పనిచేస్తామని చెప్పారు. యుఎస్ఏ ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డినేటర్ కోమటి జయరాం నేతృత్వంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని తెలిపారు. టీమంతా చిత్తశుద్ధి, అంకితభావంతో పని చేసి రాబోయే ఎన్నికలలో పార్టీ విజయానికి తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ మాతృభూమిపై ఎన్నారైలకు ఉన్న ప్రేమ, పార్టీకి మీరు అందిస్తున్న సహకారం మరువలేనిదని కొనియాడారు. కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మొట్టమొదటి అమెరికా ఎన్నారై నగర కమిటీగా విల్లింగ్ టన్, డెలావేర్‌లు నిలచిపోతాయని చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి, రాష్ట్ర అధికార ప్రతినిధి గ్రీష్మలను కలిసి డెలావేర్ ఎన్నారై టీడీపీ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే కార్యక్రమాలను వివరించారు.






## మహిళలను క్షమాపణ చెప్పిన రాందేవ్ బాబా

ముంబై, నవంబరు 28: ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్ మహిళలకు సోమవారం క్షమాపణ చెప్పారు. మహిళలపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆయన క్షమాపణ చెప్పారు. మహారాష్ట్రలోని థానేలో ఏర్పాటు చేసిన యోగా క్యాంప్‌లో ఆయన మాట్లాడుతూ మహిళలు చీరలో, సల్వార్ సూట్స్‌లో చూడచక్కగా ఉంటారని, ఏం ధరించక పోయినా కూడా బాగుంటారని అన్నారు. ఆ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా మహిళాసంఘా(లు భగ్గుమన్నాయి. రాందేవ్ వ్యాఖ్యలను నెటిజన్లు తీవ్రంగా ఖండించారు. మహారాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రస్థాయిలో స్పందించింది. బాబా రాందేవ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నానని, ఆయన చేసిన దిగ జారుడు వ్యాఖ్యలపై రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని మహారాష్ట్ర మహిళా కమిషన్ చీఫ్ రూపాలి చకంకర్ ట్వీట్ చేశారు. రాందేవ్ వ్యాఖ్యలను ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మలివాల్ కూడా ఖండించారు. మహారాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భార్య ముందే రాందేవ్ బాబా ఈ వ్యాఖ్యలు చేయడం శోచనీయమని, ఈ వ్యాఖ్యలు మహిళలను తీవ్రంగా బాధించాయని, రాందేవ్ క్షమాపణ చెప్పాలని స్వాతిమలివాల్ ట్వీట్‌చేశారు. రాం దేవ్ వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో కూడా చర్చకు దారితీశాయి. రాందేవ్ వ్యాఖ్యలపై అక్కడే ఉన్న అమృత ఫడ్నవీస్ ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేయలేదని శివసేన నేత సంజయ్‌రౌత్ ప్రశ్నించారు. దాంతో, బాబా రాందేవ్ క్షమాపణ చెప్పడంతోపాటు మహిళల సాధికారత కోసం, సమాజంలో మహిళలు గౌరవప్రదంగా వెలుగొందడం కోసం ఎల్లప్పుడూ శ్రమించే వ్యక్తినని చెప్పారు. తనకు మహిళలను కించపరిచే ఉద్దేశం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికీ ఎవరినై నా తన వ్యాఖ్యలు బాధించి ఉంటే క్షమాపణ చెబు తున్నానని బాబా రాందేవ్ చెప్పారు.

# మత మార్పిళ్లకు వ్యతిరేకంగా కొత్త చట్టం

### సుప్రీం కోర్టుకు తెలిపిన కేంద్రం

న్యూఢిల్లీ,నవంబరు 28: బలవంతపు మత మార్పిళ్లకు వ్యతిరేకంగా త్వరలో చట్టం తీసుకురానున్నట్లు కేంద్రం సోమవారం సుప్రీం కోర్టుకు తెలిపింది. బలవంతపు మత మార్పిడిని తీవ్రమైన అంశంగా సుప్రీం కోర్టు గుర్తించింది. ఈ విషయమై కేంద్రం జోక్యం చేసుకుని మత మార్పిడులు ఆపడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. మోసం, ప్రలోభపెట్టడం, బెదిరింపుల ద్వారా మతమార్పిడిని చేయించడాన్ని సుప్రీంకోర్టు గుర్తించింది. బలవంతపు మత మార్పిళ్ల అంశాన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని, అతిత్వరలో దీనిపై చట్టం తీసుకొస్తామని కేంద్రం సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. మోసపూరిత మతమార్పిడికి వ్యతిరేకంగా న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ చేసిన విజ్ఞప్తిపై కేంద్రం స్పందించింది. మహిళలు, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తరగతులతో సహాసమాజంలోని బలహీన వర్గాలకు రక్షణ కల్పించేందుకు బలవంతపు మత మార్పిడికి వ్యతిరేకంగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు డిసెంబరు 5వ తేదీకి వాయిదా వేసింది.

ఇప్పటికే 9రాష్ట్ర ప్రభుత్వాలు బలవంతపు మత మార్పిళ్లకు వ్యతిరేకంగా చట్టాలు తెచ్చినట్లు తెలిపింది. కేంద్రం తరఫునకూడా అతిత్వరలో చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. బలవంతపు మత మార్పిళ్లకు వ్యతిరేకంగా ఒడిశా, మధ్యప్రదేశ్, గుజరాత్, చత్తీస్‌గఢ్,జారండ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, హర్యానా, కర్ణాటక రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలు చేశాయి.



### కర్ణాటక ప్రభుత్వ చట్టం

తప్పుడు వివరణ, బలవంతం, మోసం, అనుచిత ప్రలోభాలు, నిర్బంధం లేదా పెళ్లి వంటి కారణాలతో ఒకమతం వారు మరొక మతంలోకి మారడాన్ని కర్ణాటక ప్రభుత్వం చేసిన చట్టం నిషేధిస్తోంది. ఈ చట్టం ప్రకారం నేరానికి పాల్పడినవారికి కనీసం మూడేళ్ళ నుంచి గరిష్ఠంగా ఐదేళ్ళ వరకు జైలు శిక్ష విధించవచ్చు. అంతేకాకుండా రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చు. మైనర్, మహిళ, షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగలకు చెందినవారిని చట్టవిరుద్ధంగా మతం మార్చినవారికి 3 నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్ష, రూ.50,000వరకు జరిమానా విధించవచ్చు. ఈ చట్టానికి వ్యతిరేకంగా సామూహిక మత మార్పిడులకు పాల్పడినవారికి 3నుంచి 10 సంవత్సరాలవరకు జైలుశిక్ష,రూ.1,00,000వరకు జరిమానా విధించవచ్చు.మతం మారాలనుకునేవారు కనీసం 60 రోజులు ముందుగా డిప్యూటీ కమిషనర్‌కు తెలియజేయాలని ఈ చట్టంచెప్తోంది.మతంమారిన తర్వాత 30 రోజుల్లోగా ఆవిషయాన్ని తెలియజేయాలని పేర్కొంది.

# ఢిల్లీ ఎయిమ్స్ సర్వర్ హ్యాక్

### రూ.200 కోట్లు డిమాండ్ చేస్తున్న హ్యాకర్లు




న్యూఢిల్లీ, నవంబరు 28: ఢిల్లీలోని ఆల్‌ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైనెస్ (ఎయిమ్స్) సర్వర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం హ్యాక్ చేశారు. క్రిప్టోకరెన్సీ రూపంలో రూ.200 కోట్లు చెల్లించాలని హ్యాకర్లు డిమాండ్ చేశారు. సర్వర్ డౌన్‌కావడంతో ఆరు రోజులుగా ఎమర్జెన్సీ ఔట్ పేషెంట్, ఇన్‌పేషెంట్, లేబొరేటరీ విభాగాల్లో పేషెంట్ కేర్ సేవలు మాన్యు వల్‌గా నిర్వహిస్తున్నారు. ఈ సర్వర్‌లో మాజీ ప్రధానులు, మంత్రులు, బ్యూరోక్రాట్‌లు, న్యాయమూర్తులు, ఇతర ఉన్నతాధికారులు సహా ప్రముఖవ్యక్తుల తోపాటు దాదాపు 4కోట్ల మంది డేటా ఉన్నట్లు తెలుస్తోంది.

ఇండియా కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, ఢిల్లీ పోలీసులు, కేంద్ర హెూంమంత్రిత్వశాఖ ప్రతినిధులు ఈవిషయమై దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ ఇంటెలిజెన్స్ ఫ్యూజన్ అండ్ స్ట్రాటజిక్ ఆపరేషన్స్ యూనిట్ వారు దీనిపై దోపిడీ,సైబర్ టెర్రరిజం కేసులను నమోదు చేశారు.గత ఆరు రోజులుగా సర్వర్ మొత్తం హ్యాకర్ల చేతుల్లోనే ఉంది.దాంతో రోగుల సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఆస్పత్రిలోని ఓపీడీ, ఐపీడీలకు వచ్చే రోగులు చికిత్స అందక ఇబ్బందులు పడు తున్నారు. అయితే, సేవలన్నీ మాన్యువల్‌గా అమలు చేస్తూ రోగులకు ఇబ్బంది రాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

వివిధ కేంద్ర దర్యాప్తు సంస్థల సూచనల మేరకు ఆస్పత్రిలోని కంప్యూటర్లలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. కాగా, ఈ-హాస్పిటల్ డాటాబేస్, అప్లికేషన్ సర్వర్లను ఎన్ఐసీ పునరుద్ధరించింది. ఎన్ఐసీ బృందం ఎయిమ్స్‌లో ఉన్న ఇతర ఈ-హాస్పిటల్ సర్వర్‌ల నుంచి ఇన్‌ఫె క్షన్‌ను స్కాన్ చేసి శుభ్రపరుస్తున్నాయి. నెట్‌వర్క్ ను పూర్తిగా శుభ్రపరిచేందుకు మరో ఐదు రోజుల సమయం పట్టే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.




## హ్యాకర్ల చేతిలో 50కోట్లమంది

# వాట్సాప్ యూజర్ల డాటా!

### భారత్‌కు చెందిన 61లక్షల మంది సమాచారం కూడా ఆన్‌లైన్‌లో అమ్మకానికి




న్యూయార్క్: ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ నుంచి భారీగా డేటా లీక్ అయినది. దాదాపుగా 50 ... లైన్‌లో విక్రయానికి ఉంచినట్లు సమాచారం తెలుస్తోంది. యూఎస్, యూకే, ఈజిప్ట్, సౌదీ అరేబియా, భారత్ సహా 84 దేశాల వాట్సాప్ వినియోగదారుల మొబైల్ నంబర్లను ఆన్‌లైన్‌లో హ్యాకర్లు అమ్మకానికి ఉంచారు. ఓ హ్యాకింగ్ కమ్యూనిటీ ఫోరమ్‌లో ఫోన్ నంబర్ల విక్రయానికి సంబంధించిన ప్రకటన పెట్టినట్లు తెలుస్తోంది. ఓ నివేదిక ప్రకారం.. అతిపెద్ద డేటా ఉల్లంఘనలలో ఒకటిగా భావిస్తున్న ఈ వ్యవహారంలో దాదాపు 500మిలియన్ల వాట్సాప్ వినియోగదారుల ఫోన్‌నంబర్ల డేటాబేస్ ఆన్‌లైన్‌లో విక్రయానికి ఉంచారు. అత్యధికంగా ఈజిప్టు నుంచి 4.5 కోట్ల మంది డేటా.. అత్యల్పంగా రష్యా నుంచి కోటి మంది వాట్సాప్ యూజర్ల నంబర్లు లీకైనట్లు తెలు స్తోంది. ఒక్కో దేశానికి చెందిన యూజర్ నంబరుకు ఒక్కో ధరతో అమ్మకానికి పెట్టారట. అమెరికా యూజర్ నంబర్ ధర 7వేల డాలర్లు (సుమారు రూ. 5,71,690), యూకే డేటా 2500 డాలర్లు, జర్మనీ డేటా 2వేల డాలర్లుగా ఉన్నట్లు తెలిసింది. భారత దేశంలో 61.62 లక్షల మంది వాట్సాప్ యూజర్ల ఫోన్ నంబర్లు ఆన్‌లైన్‌లో విక్రయానికి ఉంచినట్లు సమాచారం. ఈ నంబర్లను సైబర్ నేరగాళ్లు కొనుగోలు చేసుకుని.. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడే ప్రమాదం ఉంది. భారీగా డబ్బు కోల్పోయే ప్రమాదం ఉంది. డేటా బ్రీచ్ ద్వారా సేకరించిన సమాచారంతో ఫిషింగ్ ఎటాక్స్ చేసే అవకాశం ఉంది. అందుకే గుర్తుతెలియని నంబర్ల నుంచి కాల్స్, మెసేజ్‌లు వస్తే.. అస్సలు స్పందించొద్దని సైబర్ నిపుణులు సూచించారు. మెటాకు చెందిన సంస్థల్లో డేటా బ్రీచ్ ఇదే మొదటిసారి మాత్రం కాదు. గత సంవత్సరం 500 మిలియన్లకు పైగా ఫేస్‌బుక్ వినియోగదారుల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో లీక్ చేశారు. లీకైన డేటాలో ఫోన్ నంబర్లు, వ్యక్తిగత, ఇతర వివరాలు లీకైన సంగతి తెలిసిందే. హ్యాకర్స్ ఇష్టం వచ్చినట్టు రెచ్చిపోవడంతో మనమే జాగ్రత్తగా ఉండాలి. గుర్తుతెలియని నంబర్లకు దూరంగా ఉండడమే మంచిది.



## చైనాలో బిబిసి జర్నలిస్ట్ అరెస్టు

## యుకె ఖండన

లండన్: చైనాలో గుర్తింపు పొందిన జర్నలిస్ట్‌గా పనిచేస్తున్న బిబిసి పాత్రికేయుడు ఎడ్ లారెన్స్‌ను చైనా పోలీసులు నిర్బంధించి దాడిచేయడాన్ని యునైటెడ్ కింగ్ డమ్ తీవ్రంగా ఖండించింది. షాంఘైలో కోవిడ్ నిరసనలను కవర్ చేస్తున్నప్పుడు తమ జర్నలిస్టులలో ఒకరిని అరెస్టు చేసి కొట్టారని బిబిసి చెప్పడంతో బ్రిటన్ ప్రభుత్వం సోమవారం చైనా పోలీసుల తీరును తీవ్రంగా ఖండించింది. ఇది దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీస్తుందని పేర్కొంది. అయితే కొద్దిగంటల తర్వాత లారెన్స్ విడుదలయ్యాడు. పోలీసులు నన్ను కొట్టకుండా ఆపడానికి ప్రయత్నించిన ఒక స్థానికుడ్ని కూడా పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. బ్రిటీష్ విదేశాంగ కార్యదర్శి జేమ్స్ స్పందిస్తూ ఈ సంఘటనను తమను తీవ్రంగా కలవరపరిచిందని అన్నారు. మీడియా స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కును గౌరవించాలి. ఈ విషయంలో ఏ దేశానికీ మినహాయింపు లేదు' అని ట్వీట్ చేశారు. జర్నలిస్టులు బెదిరింపులకు తావులేకుండా తమ పని తాము చేసుకుపోవాలని సలహా ఇచ్చారు.

## చైనీయుల శాంతియుత నిరసనలకు

# యునైటెడ్ స్టేట్స్ మద్దతు



వాషింగ్టన్: చైనాప్రజల శాంతియుత నిరసనకు యునైటెడ్ స్టేట్ మద్దతు ఇస్తుందని వైట్ హౌస్ సోమవారం తెలిపింది. కోవిడ్-19 వ్యాక్సిన్‌ల కోసం చైనా నుండి తమకు ఎటువంటి అభ్యర్థనలు అందలేదని తెలిపింది. కోవిడ్-19 లాక్‌డౌన్‌లకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు చైనా ప్రజలకు ఉందని అన్నారు. ప్రదర్శనల వల్ల పౌరసరఫరాలపై ఎటువంటి ప్రభావం ఉండబోదని అమెరికా అభిప్రాయపడింది. ప్రజలు సమావేశమై శాంతి యుతంగా నిరసన తెలిపే హక్కులను, విధానాన్ని చట్టపరంగా అనుమతించాలి. వారు తమ సమస్యను విన్పిస్తారని వైట్ హౌస్ జాతీయ భద్రతా ప్రతినిధి జాన్‌కిర్బీ విలేకరులతో అన్నారు. శాంతియుత నిరసన హక్కుకు వైట్ హౌస్ మద్దతు ఇస్తుందని ఆమె పేర్కొంది.




# తెలుగువాడి ఖ్యాతిని ఖండాంతరాల్లో చాటిన మహనీయుడు ఎన్టీఆర్

## గుంటూరులో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

గుంటూరు (చైతన్యరథం), నవంబర్ 28: గుంటూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యాన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి మాట్లాడుతూ రాజకీయానికి నూతన అర్థం చెప్పిన మహెూన్నతుడు అన్న ఎన్టీఆర్ అని, నిత్యం జనంలో మమేకమయ్యే నేతలే ప్రజాప్రతినిధులుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారని అన్నారు. రాజకీయ పార్టీ స్థాపించిన తొమ్మిదినెలల్లో అధికారాన్ని చేపట్టే ప్రపంచంలోని రికార్డు సృష్టించడమేగాక దేశ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగుజాతికి, తెలుగుభాషకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన అన్న ఎన్టీఆర్ ప్రతిఒక్క తెలుగువాడిగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. తెలుగువాడి ఆత్మ గౌరవం కోసం అనునిత్యం పాటుబడిన ఆ మహెూన్నతుడ్ని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు.

మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళని నినదించిన సంఘ సంస్కర్త ఎన్టీఆర్. పేదల సంక్షేమానికి, సంస్కరణలకు ఆద్యుడని కొనియాడారు. ఒక శ్రామికుడి మాదిరిగా ఖాకీ దుస్తులు ధరించి, నిరంతరం ప్రజల్లో వుంటూ ప్రజల హృదయాలను దోచుకున్నారని అన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవమే నినాదంగా తెలుగువారి మనోభావాలను ప్రభావితం చేశారన్నారు. 97 ఎళ్ళ సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెసు పార్టీని పార్టీపెట్టిన తొమ్మిదినెలల్లో మట్టికరిపించడం ఎన్టీఆర్ కే సాధ్యమైందన్నారు.

మంత్రి మాకినేని పెదరత్తయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజల కోసం చేసిన సేవలను మనందరం స్మరించుకోవడానికి శత జయంతి ఉత్సవాలు నిర్వహించడం సముచితమన్నారు. ఎన్టీఆర్ పేద ప్రజలకు సేవ చేయాలనే సత్సంకల్పంతో సినీరంగం నుండి వచ్చి తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. తెలుగువాడి సత్తా ప్రపంచానికి చాటారన్నారు. రాజకీయంగా ఏ అనుభవం లేకపోయినా... ప్రజల కోసం చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.

గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నటుడిగా, కళాకారుడిగా, రాజకీయాలలోకి ప్రవేశించి ప్రజా జీవితంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చారన్నారు. తన 60వ ఏట రాజకీయ రంగ ప్రవేశం చేసి తెలుగుజాతికి జీవం పోసి దేశ రాజకీయాల స్వరూపాన్నే మార్చేశారన్నారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజా సంక్షేమ పాలనకు బాటలు వేసి భారత రాజకీయ చరిత్రలో సంక్షేమ అధ్యయనానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.

అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లా వీరయ్య చౌదరి, మొవ్వా వెంకట సుబ్బమ్మ నంది బాబ్జి, లాడ్జి వెంకటేశ్వరరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు దూళిపాళ్ల నరేంద్రకుమార్, మాజీ ఎమ్మెల్సీ ఏ.యస్ రామకృష్ణ, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నిమ్మల శేషయ్య, మద్దిరాల ఇమ్మానుయేల్, నందం అబద్ధయ్య, ముత్తినేని రాజేష్, గ్రీష్మ, దాసరి రాజామాష్టరు, మానుకొండ శివప్రసాద్, కనపర్తి శ్రీనివాస్, దామినేని శ్రీనివాస్, కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, పోతురాజు సమంత, అన్నాబత్తుని జయలక్ష్మి, రావిపాటి సాయికృష్ణ, వేములకొండ శ్రీనివాస్, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, ముడావత్ శ్రీను నాయక్, నూతలపాటి రామారావు, షేక్ లాల్ వజీర్, షేక్ అబ్దుల్ గని తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ చైర్మన్లు ఫుల్ నిధులు నిల్

### అనంతపురం పార్లమెంట్ బీసీ కమిటీ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య



అనంతపురం,నవంబర్ 28, (చైతన్యరథం): రాష్ట్రంలో కార్పొరేషన్ చైర్మన్లు ఫుల్ నిధులు మాత్రం నిల్ అని అనంతపురం పార్లమెంట్ బీసీ కమిటీ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా సోమవారం 56 బీసీ కార్పొరేషన్ చైర్మన్లు ఫుల్ నిధులు నిల్ బీసీలకు ఇదేం కర్మ అనే నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతపూర్ పార్లమెంట్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్‌తో కలిసి ముఖ్య అతిథిగా అనంతపురం నియోజవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, సింగనమల దిసభ్య కమిటీ సభ్యుడు ఆలం నర్సానాయుడు, బీ.గుంతకల్ నియోజ కవర్గం నాయకులు టిడిపి రాష్ట్రకార్యదర్శి వెంకట శివుడు యాదవ్ రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ, బీ.దేవర్ల మురళి,బిసి అనుబంధం కమిటీసభ్యులు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయ స్ఫూర్తితో స్థాపించింది టీడీపీ

### - రాజంపేట పార్లమెంట్ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్



మదనపల్లె, నవంబర్ 28, (చైతన్యరథం): జ్యోతిరావు పూలే ఆశయ స్ఫూర్తితో స్థాపించింది టీడీపీ అని రాజంపేట పార్లమెంట్ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. టీడీపీ రాజంపేట పార్లమెంట్ పరిధిలోని మదనపల్లె నందలి టీడీపీ కార్యాలయంలో సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ ఘనంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధు బాబు, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్‌జే వెంక టేష్, గుత్తికొండ త్యాగరాజు, రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి, టిఎన్ఎస్ఎఫ్ ప్రభాకర,రాజంపేట పార్లమెంట్ బెస్త సాధికార సమితి అధ్యక్షులు బొంబాయి దుర్గ, రాజంపేట పార్లమెంట్ మహిళా ప్రధానకార్యదర్శి విజయమ్మ, బీసీ నాయకులు సాకే కృష్ణమూర్తి, రామాంజులు, నాగరాజ, రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, మోహన్‌రెడ్డి సదాశివ, విశ్వనాథ్, రామచంద్రారెడ్డి, అంజి, శంకర్‌రెడ్డి, మల్లికార్జున, అల్లంవల్లి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



తెనాలి నియోజకవర్గం కొత్తూరులంక బాదుడే బాదుడులో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



## టిడిపి బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా గురుమూర్తి

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 28: తెలుగుదేశంపార్టీ బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గానికి చెందిన వీరంకి గురుమూర్తిని నియమిస్తూపార్టీ రాష్ట్రఅధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీచేశారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో బిసిలకు జరుగుతున్న అన్యాయం,ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ గళాన్ని బలంగా వినిపించాల్సిందిగా ఈ సందర్భంగా ఆయనను కోరారు.తెలుగుదేశం ప్రభుత్వహయాంలో ఉపాధి హామీమండలి రాష్ట్రకమిటీ సభ్యునిగా పనిచేసిన గురుమూర్తి ప్రభుత్వం మారిన తర్వాత సుమారు 1200 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను రాబట్టడానికి తమవంతుకృషిచేశారు. కృష్ణా జిల్లాలో బలమైన బిసి సామాజికవర్గానికి చెందిన గురుమూర్తిని పలువురు బిసి నేతలు అభినందించారు.

### చంద్రబాబు, లోకేశ్‌లపై అవాకులు,

## చవాకులు పేలితే తాట తీస్తాం

### రాయచోటి టిడిపి ఇంఛార్జి ఆర్.రమేష్ కుమార్ రెడ్డి



రాయచోటి, నవంబర్ 28, (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు,టీడీజీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌లపై అవాకులు, చవాకులు పేలితే తాటతీస్తామని అన్నమయ్య జిల్లా రాయచోటి టిడిపి ఇంఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డిపై రాయచోటి ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి సోదరుడు మితిమీరి ప్రవర్తిస్తున్నారన్నారు. చంద్రబాబు, లోకేశ్‌లతో పాటు పలు పత్రికలు, న్యూస్‌ఛానళ్లపై చేసిన వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. జాకీ కంపెనీ తరలిపోవడానికి వైసీపీ నాయకులే కారణం అని నిజంచెబితే చంద్రబాబు, లేకేశ్‌లను దుర్భాషలాడుతారా అని ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు అవాకులు, చవాకులు పేలిస్తే ఊరుకునేది లేదని తెలిపారు.అనంతరం కార్యకర్తలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష,దుద్యాల అనిత దీప్తి,పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్‌వలి, టీఎన్ఎస్ఎఫ్ సాయిప్రతాప్, మహబూబ్ భాష, మాబుఅలీఖాన్, కొట్టే చలపతి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సాంఘిక విప్లవకారుడు




మచిలీపట్నం, నవంబర్ 28, (చైతన్యరథం): మహాత్మా జ్యోతిరావు పూలే గొప్పసాంఘిక విప్లవకారుడని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొనారు. సోమవారం మచిలీపట్నం నగరం వలందపాలెంలో వున్న మహాత్మా జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీమంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు తెదేపా బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. నేను అంటే నాసమాజం అని నమ్మినవ్యక్తి జ్యోతీరావు పూలే అన్నారు. అందులో భాగంగానే అట్టడుగువర్గాలప్రజలల్లో చైతన్యం రగిలించారన్నారు. బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి,సాధికారతకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈకార్యక్రమంలో వారితోపాటు, మచిలీపట్నం నియోజకవర్గం తెదేపా బీసీ విభాగం అధ్యక్షులు, సభ్యులు, తెలుగుదేశంపార్టీ నగర, గ్రామీణ అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్‌లు,డివిజన్ ఇన్చార్జులు బ్లాక్ ఇన్చార్జిలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సభలో మహిళలకు
# అవమానం క్షమించరానిది

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట, నవంబర్ 28, (చైతన్యరథం): ఇటీవల నరసాపురంలో సీఎం జగన్‌రెడ్డి పాల్గొన్న సభలో మహిళ లకు జరిగిన అవమానం క్షమించరాని దని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. సీఎం సభకు వచ్చిన ముస్లిం మహిళలను నల్ల బురఖాలు తీసి వేయాలని, ముస్లిం ఇతర మహిళలు కప్పుకున్న నల్ల చున్నీలను తీసివేయాలని అధికారులు నిబంధన లు పెట్టడం క్షమించరాని నేరమన్నారు. ఈ విధంగా ప్రవర్తించిన అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించాలని, సీఎం రాష్ట్ర ప్రజలకు, మహిళ లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంత రం స్పందన కార్యక్రమంలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు షేక్ మీర వాలి, మన్నన్ షరీఫ్, జరీనా బేగం, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు మాబు, పట్టణ మైనార్టీ అధ్యక్షు డు బడే బాబు, మైనార్టీ నాయకులు చవపాటి సైద వాలి, మాదిన రసూల్, ఉమ్మర్, సయ్యద్ బాషా, మొహమ్మద్ రఫీ, నాగూర్, అక్బర్, టీడీపీ నాయకులు బండారుపల్లి విశ్వేశ్వరరావు, వెన్న బాలకోటిరెడ్డి, కడియం కోటి సుబ్బారావు, దాసరి ఉదయ్ శ్రీ, చల్లా సుబ్బారావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తిరుపతిలో మహాత్మ జ్యోతిరావ్ పూలేకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

## అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనే
# జ్యోతిరావు పూలే ధ్యేయం

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఫిరోజ్



గురజాల, నవంబర్ 28, (చైతన్యరథం): అంట రానితనం, కుల వ్యవస్థ నిర్మూలనే జ్యోతిరావు పూలే ధ్యేయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఫిరోజ్ తెలిపారు. సోమవారం పల్నాడు జిల్లా గురజాల నియోజ కవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని సత్య సాయిబాబా కళ్యాణమండపం నందు తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం విధి విధానాలపై గురజాల నియోజకవర్గం లోని క్లస్టర్ ఇన్చార్జిలకు, యూనిట్ ఇన్చార్జిలకు, బూత్ కన్వీనర్లకు, మండల పార్టీ కన్వీనర్లకు శిక్షణ, చర్చా కార్యక్రమం జరిగింది. ఆర్.టీ.యస్ గ్రూపు అవగాహనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొట్టమొదటిగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధారణకు కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా గురజాల నియోజవర్గంలోని బీసీ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఆర్టిఎస్ గ్రూపు అవగాహనపై రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి అందరికీ ఆర్టీఎస్ గ్రూపు ఎలా వాడాలో, వాటి విధివిధానాల గురించి, పార్టీని ఏ విధంగా బలోపేతం చేయాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరావు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు షేక్ ఫిరోజ్, పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కోటిరెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ ఐటీడీపీ జనరల్ సెక్రెటరీ అప్పారావు, మరియు క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, మండల పార్టీ కన్వీనర్లు, నియోజకవర్గ, పల్నాడు జిల్లా, మరియు రాష్ట్ర స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జగన్ రెడ్డి పని అయిపోయింది!

## మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



నెల్లూరు(చైతన్యరథం), నవంబర్ 28: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పని అయిపోయిందని, కడప జిల్లా నుంచే వైసిపి పతనం మొదలుకాబోతోందని మాజీ మంత్రి,టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన సర్వేపల్లి నియోజకవర్గపార్టీ సమావేశంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని జనంలోకి తీసుకెళ్లే విషయమై పార్టీ నేతలతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వ అరాచకాలతో ఇదేం ఖర్మ అని రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు తలలు పట్టుకుంటున్నారన్నారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప రైతులకు వ్యవసాయశాఖ మంత్రి కాకాణి ఒరగబెట్టిందేమి లేదు. ఆయన పదవి చేపట్టినప్పటి నుంచి ఆక్వా నుంచి యర్రగడ్డల రైతుల వరకు అందరికీ కష్టాలేనని ఎద్దేవా చేశారు.

### టిడిపి గెలుపు చారిత్రక అవసరం

తెలుగుదేశంపార్టీ చేపట్టిన ఇదేం ఖర్మ కార్యక్రమం ద్వారా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సోమిరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తుతో పాటు మన బిడ్డల భవిత కోసం తెలుగుదేశాన్ని గెలిపించాల్సి ఉందన్న చారిత్రక అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తొలిరోజునుంచే రాష్ట్రంలో అవినీతి, అరాచకం, దోపిడీ, కక్షసాధింపులు రాజ్యమేలుతున్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులకు ఎలాంటి షరతులు లేకుండా యూనిట్‌కు రూ.2కు విద్యుత్ అందించామని తెలిపారు. ఆ సమయంలో తాను అధికారంలోకి వస్తే రూ.1.50కి ఇస్తామని మాయమాటలు చెప్పిన జగన్‌జోన్‌ల పేరుతో ఆక్వారైతుల నడ్డి విరగ్గొట్టారన్నారు.

### సీతమ్మ చలివేంద్రం భూములపై కన్నేశారు

టీడీపీ ప్రభుత్వపాలనలో తనతోపాటు మన నాయకుల అందరిపై వైసీపీ సోషల్ మీడియా, సాక్షి పత్రిక ద్వారా దుష్ప్రచారం చేసిందని చంద్రమోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. విదేశాల్లో నాకు, నాకుటుంబానికి వెయ్యి కోట్లు ఉన్నాయంటూ ఏకంగా నకిలీ పత్రాలు సృష్టించారన్నారు. వైసీపీ అధికారంలోకివచ్చాక సామాన్యుల జీవనందుర్భరంగా మారింది. ఏట్లో దొరికే ఇసుక నుంచి పెట్రోలు వరకు అన్నింటిలోనూ బాదుడే బాదుడు అంటూ జనంపై భారాలు మోపుతున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో సర్వేపల్లి నియోజకవర్గంలో చేపట్టిన అనేక ప్రాజెక్టులను అర్ధంతరంగా ఆపేశారు, తమ హయాంలో దశాబ్దాలుగా కలలుగా మిగిలిపోయిన సాగునీటి ప్రాజెక్టులకు నిధులు తెచ్చాం..అటవీ అనుమతులు సాధించామని అన్నారు. మూడేళ్ల వైసీపీ పాలనలో సర్వేపల్లిలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. వెంకటాచలం మండలం కేంద్రంలోని సీతమ్మ చలివేంద్రం భూములపై కూడా కాకాణి అనుచరుల కన్నుపడింది, కనుపూరు కాలువలో కాకాణి వారి అవినీతి ఊట పారుతోంది..పనులు చేయకుండానే కోట్లకు కోట్లు భోం చేస్తున్నారని దుయ్యబట్టారు.

### సర్వేపల్లిలోనే 70కోట్ల అవినీతి!

ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే ఇరిగేషన్ పరంగా రూ.70కోట్ల అవినీతి జరిగినట్టు తెలుస్తోంది. ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగినా మంత్రికి భయపడి అధికారులు ఇవ్వని పరిస్థితి వచ్చింది..అయినా వదిలి పెట్టబోమని సోమిరెడ్డి స్పష్టంచేశారు. కాకాణి మాటలు విని టీడీపీ నేతలపై కక్షసాధింపులకు పాల్పడుతున్న అధికారుల్లో ఒక్కక్కరి పాపం పండుతూ వస్తోంది, నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ మద్యం వంటి పాపాలను మూటగట్టుకున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి జైలుకు పోక తప్పదని అన్నారు. రైతులు ఇబ్బందుల్లో ఉంటే వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాణి రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదు.. మంత్రిగా జిల్లా రైతుల కోసం చేసిన ఒక్క మంచి పని చెప్పగలరా అని ప్రశ్నించారు.

ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, పనబాక కృష్ణయ్య, తాళ్లపాక అనూరాధ, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రావూరు రాధాకృష్ణమ నాయుడు, బొమ్మి సురేంద్ర, జెన్ని రమణయ్య, పి.చెంచలబాబుయాదవ్,పొన్నూరు రామకష్ణయ్య, శ్రీపతి బాబు, పల్లంరెడ్డి రామమ్మోహన్‌రెడ్డి, గుమ్మడి రాజా యాదవ్, తలచీరు మస్తాన్‌బాబు, కుంకాల దశరధనాగేంద్ర ప్రసాద్,మావిళ్లపల్లి శ్రీనివాసులు నాయుడు, దొడ్డపనేని రాజా నాయుడు, నూనె లక్ష్మయ్య,అబూబకర్,వలిపి మునుస్వామి పాల్గొన్నారు.

# క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జిలు శక్తివంచన లేకుండా పనిచేయాలి

## తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి

మాచర్ల, నవంబర్ 28, (చైతన్యరథం): క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు శక్తివంచన లేకుండా పనిచేయాలని తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవిచౌదరి పేర్కొన్నారు. సోమవారం క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిల విధివిధానాలపై చర్చ జరిగింది. అందరూ ఎన్నికల ఏ విధంగా కష్టపడాలో, వారి ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం సూచనలు, మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాలపై విధివిధానాలపై చర్చ జరిగింది. ఆర్టిఎస్ గ్రూపు ట్రైనింగ్ క్లాస్ నిర్వహించారు. "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం గురించి, విధి విధానాల గురించి, కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలో అందరికీ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారా చంద్రబాబునాయుడు ఈ అరాచక సైకో పాలనను అంతమొందించి రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలు పడుతున్న బాధల్ని ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంపై పోరాటానికి "బాదుడే బాదుడు" అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రాగలిగారు. ఇప్పుడు మళ్లీ ప్రజలందరూ అనుకుంటున్నట్టుగా "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. పార్టీ నాయకుల ద్వారా మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇన్చార్జులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా బూత్ కన్వీనర్లు ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారు పడుతున్న ఇబ్బందుల్ని, కష్టాల్ని తెలియజేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సవ్యంగా ఇంటింటికి తెలియజేసి వారు పడుతున్న ఇబ్బందుల్ని, కష్టాలను తెలుసుకొని తెలుగుదేశం పార్టీ ద్వారా వైసిపి ప్రభుత్వాన్ని ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రభుత్వం పై వ్యతిరేకంగా ఉన్న వారిని ఓట్ల రూపంలో మలుచుకుని మన ఇన్చార్జిలను గెలిపించుకుని ముఖ్యమంత్రిగానే మరల నేను శాసనసభలో అడుగుపెడతానన్న మన గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు గారి శపధాన్ని నెరవేర్చాలన్నారు. అప్పుడే ఈ అరాచక సైకో పాలన నుండి ప్రజల్ని, రాష్ట్రాన్ని కాపాడుకున్న వారమవుతామని తెలియజేశారు. ప్రజల్లోకి ఈ కార్యక్రమాన్ని ఎలా తీసుకువెళ్ళాలనే విధానాలపై దిశానిర్దేశం చేశారు. నరసరావుపేట పార్లమెంట్ ఐటిడిపి జనరల్ సెక్రెటరీ అప్పారావు గారు సోషల్ మీడియా గురించి కొన్ని అమూల్యమైన సందేశాల్ని వివరించారు. అలాగే పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కోటి రెడ్డి ఈ కార్యక్రమంలో యువత ప్రాధాన్యత గురించి వివరించడం జరిగింది.




ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరావు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు షేక్ ఫిరోజ్, పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కోటిరెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ ఐటీడీపీ జనరల్ సెక్రెటరీ అప్పారావు తదితర నాయకులు పాల్గొన్నారు.


గతం మర్చిపోయావా తోపుదుర్తి?
12 ఏళ్ళ పాటు పోలీసులకు
దొరక్కుండా తప్పించుకున్న చరిత్ర
2014లో టిడిపి గెలవగానే
అనంతపురం నుంచి పారిపోయిన చరిత్ర
1997లో సిఐడి పోలీసులు అరెస్ట్
2009లో బెంగళూర్ పోలీసులు అరెస్ట్
2019లో ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు బెదిరింపులు
లంచాల కోసం జాకీ పరిశ్రమను తరిమేశాడు
విశాఖలో కబ్జాలు
"Criminal" candidate arrested
20 April 2009
రాప్తాడు ఎమ్మెల్యే అనుచరుల వీరంగం
02 Sep 2019
నేతలను మేపలేక
జాకీ పరార్!


బీసీల కోసం
తెలుగుదేశం చేసినవి
పేదింటి పెళ్లికి
చంద్రన్న సాయం
• స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు
• దేశ చరిత్రలో తొలిసారిగా బిసిల కోసం సబ్ ప్లాన్
• బీసీ సబ్ ప్లాన్ కి టిడిపి హయాంలో రూ. 36 వేల కోట్లు ఖర్చు
• బీసీలకు పారిశ్రామిక రాయితీలు
• 1200 బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం 124 కుల వృత్తుల వారికి ప్రోత్సాహం అందించేందుకు "ఆదరణ"
• కుల వృత్తులవారికి, చేతివృత్తులవారికి బి.సి ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలు
• బీసీలకు పెళ్లి కానుక, బీసీ భవన్ ల నిర్మాణం
• వ్యక్తిగత గౌరవానికి అభ్యంతరకరంగా ఉండే దొమ్మర, ఉప్పర, మందుల, పాముల, మొండిబండ పదాల ప్రయోగాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు
#BcPartyTdp